# Telugu (107)_SQP_XII_2023-24

## Class:XII – 2023-24

**TIME :3 Hrs** **Max Marks : 80**

### Section–A

| | |
|---|---|
| **1. Twoaregivenwriteanyone** | **6**×1m=6m |
| i. Aparichitagadyaamsam.(MCQ) | |
| ii. Aparichitagadyaamsam.(MCQ) | |
| **2.** Twoaregivenwriteanyone | 6×1m=6m |
| iii. Aparichitagadyaamsam.(MCQ) | |
| iv. Aparichitagadyaamsam.(MCQ) | |

### Section–B

| | |
|---|---|
| **3.** Chandasu(MCQ)Sevenaregivenwriteanysix | 6×1m=6m |
| **4.** Alankaralu(MCQ)Sevenaregivenwriteanysix | 6×1m=6m |
| **5.** Translation(EnglishtoTelugu) | 1×5m=5m |

### Section–C

| | |
|---|---|
| **6.** SamanyaVyasalu– Fourare givenwrite anyone | 1×6m=6m |

### Section–D

| | |
|---|---|
| 7.LongAnswer(Prose)ThreeQuestionsaregivenwriteanytwo | 2×5m=10m |
| 8.Sandarbham(Prose)TwoQuestionsaregivenwriteanyone | 1×4m=4m |
| 9.Pratipadartham(Poetry)Twoaregivenwriteanyone | 1×6m=6m |
| 10.LongAnswer(Poetry)Twoaregivenwriteanyone | 1×5m=5m |
| 11.Sandarbham(Poetry)TwoQuestionsaregivenwriteanyone | 1×4m=4m |
| 12.Upavachakam(LongAnswer)Twoaregivenwriteanyone | 1×6m=6m |
| 13.KavulaCharitra–(LongAnswer)Two aregivenwriteanyone | 1×6m=6m |
| 14.KavulaCharitra–(ShortAnswer)Threearegivenwriteanyone | 1×4m=4m |

**Internalassessment**

| | |
|---|---|
| 1. PeriodicTest | 5marks |
| 2. MultipleAssessments | 5marks |
| 3. Notebooks | 5marks |
| 4. StudentEnrichmentActivities | 5marks |
| | **Total:**20marks |

**General Instructions:**

1. The question paper contains 4 sections.
2. Total 80 marks
3. Section-A Reading Comprehension,
   Section-B Grammar,
   Section-C Creative writing,
   Section-D Literature.

.....................................................................................................................................

## భాగము – ఎ

## 1. కింది గద్యాంశములను చదివి ఏదైనా ఒకటి ఎన్నుకొని అడిగిన ప్రశ్నలకు సరియైన సమాధానమును గుర్తించుము. 6 x 1 = 6

**A)** 1833లో స్వీడన్ రాజధాని స్టాక్ హోమ్లో ఆల్ఫ్రెడ్ బెర్నార్డ్ నోబెల్ జన్మించాడు. ఇతడు పరిశోధకుడిగా, పారిశ్రామిక వేత్తగా ఎన్నో విజయాలు సాధించాడు. పొగలేని తుపాకీని కనిపెట్టాడు. సుమారు ఎనభైకి పైగా ఫ్యాక్టరీలు స్థాపించి అత్యంత సంపన్నుడయ్యాడు. ఈ మహామేధావి 20 లక్షల పౌండ్లను ఒక నిధిగా ఏర్పాటు చేసి ఆ నిధిపై వచ్చే వడ్డీతో వివిధ రంగాలలో ప్రతిభావంతులకు అవార్డులు ఇవ్వాలని నిర్ణయించాడు. 1901లో ఈ అవార్డుల ప్రదానం ప్రారంభమైంది. శాంతి, సాహిత్య, వైద్య, భౌతిక, రసాయన రంగాలకు మొదట్లో ఈ అవార్డు ఇచ్చేవారు. తరువాత ఆర్థిక శాస్త్ర రంగానికి కూడా ఈ బహుమతి ఇవ్వడం ప్రారంభించారు. ప్రతి సంవత్సరం నోబెల్ వర్ధంతి రోజైన డిశంబరు 10న స్టాక్హోమ్లో ఈ పురస్కారాలు అందజేయడం జరుగుతుంది. స్టాక్ హోంలో గల బ్లూహాల్లో స్వీడన్ రాజు నోబెల్ బహుమతిని అందజేస్తారు.

నోబెల్ బహుమతులు పొందినవారిలో అమెరికావారే అధికం. భారతదేశానికి ఇప్పటికి ఏడు నోబెల్ బహుమతులు వచ్చాయి. సాహిత్యానికి రవీంద్రనాథఠాగూర్, భౌతిక శాస్త్రంలో సర్.సి.వి. రామన్ మరియు సుబ్రహ్మణ్య చంద్ర శేఖర్, వైద్య రంగంలో హరగోవింద ఖురానా, శాంతికి మదర్ థెరిసా, ఆర్థికరంగంలో అమర్త్యసేన్ ఈ నోబెల్ బహుమతిని పొందారు.

సాహిత్యానికి నోబెల్ బహుమతి ఇంగ్లీషు నవలా రచయిత వి.ఎస్.పి.నైపాల్కు లభించింది. భారత సంతతికి చెందిన నైపాల్ పూర్తి పేరు విద్యాధర సూరజ్ పర్సాద్ నైపాల్. ఈయన పూర్వీకులు భారతీయులే. ఇంగ్లండ్ లోని ఆక్స్ఫర్డ్ యూనివర్శిటీలో విద్యాభ్యాసం చేశాడు. 1962లో తొలిసారిగా భారత్ను దర్శించిన నైపాల్ 1964లో "యాన్ ఏరియా ఆఫ్ డార్క్నెస్" అనే నవల రాశారు. తాను సాధించిన విజయాలన్నింటినీ" తాను ఉంటున్న బ్రిటన్ కు, తన పూర్వీకులు జన్మస్థానమైన భారత్కు అంకితమిస్తున్నాన'ని నైపాల్ ప్రకటించడం గమనార్హం.

<u>ప్రశ్నలు:</u>

I) నోబెల్ అవార్డుల ప్రదానం ఏ సంవత్సరంలో ప్రారంభమైంది?

A ) 1701 B )1801 C )1901 D )2001

ii)సాహిత్యరంగంలో నోబెల్ బహుమతిని పొందింది ఎవరు?

A) రవీంద్రనాధ ఠాగుర్ B) బాలగంగాధర తిలక్ C) లాలా లజపతిరాయ్ D) ఎ.పి.జె. అబ్దుల్ కలాం

iii) నోబెల్ బహుమతులు అధికంగా పొందిన దేశం ఏది?
A) బ్రిటన్ B) ఆస్ట్రేలియా C) అమెరికా D) భారత్
iv) వి. ఎస్.పి.నైపాల్ ఏ సంతతివాడు?
A) అమెరికా B) భారత్ C) బ్రిటన్ D)ఇండోనేషియా
v) . నోబెల్ బహుమతిని ప్రతి సంవత్సరం ఎప్పుడు ఇస్తారు?
A) డిసెంబర్ 1న B) డిసెంబర్ 10న C) డిసెంబర్ 11న D)డిసెంబర్ 21
vi. "యాన్ ఏరియా ఆఫ్ డార్నెస్" అనే నవలను ఎవరు రాశారు
A) హరగోవింద ఖురానా B) శాంతికి మదర్ థెరిస్సా C) నైపాల్ D) సర్.సి.వి. రామన్

B) భారతీయ భాషా కుటుంబాల్లోనే కాక, ప్రపంచ భాషా కుటుంబాల్లో అతి పెద్ద భాషా కుటుంబం ద్రావిడభాషా కుటుంబం. ఈ ద్రావిడ భాషా కుటుంబం ముఖ్యంగా దక్షిణ భారతదేశం అంతటా వ్యాపించి వుంది. దాదాపు 4 వేల సంవత్సరాల ప్రాచీన సుదీర్ఘ చరిత్ర వుంది. 23 భాషలతో, ఇంచుమించు 24 కోట్ల జనాభాతో విలసిల్లుతోంది. ద్రావిడ భాషా కుటుంబంలో తెలుగుభాష చాలా విశిష్టమైంది. భారతదేశంలో మాట్లాడే వివిధ ద్రావిడ, ద్రావిడేతర కుటుంబ భాషల్లో తెలుగు భాష ప్రముఖ స్థానం ఆక్రమించింది.
పాశ్చాత్యులు, తెలుగు భాష గొప్పతనాన్ని గూర్చి వేనోళ్ళ పొగిడారు. మరుగున పడిన అనేక తెలుగు కావ్యాల్ని, పద్యాల్ని, ఇతర రచనల్ని వెలుగులోకి తెచ్చారు. నిఘంటువుల్ని, వ్యాకరణ గ్రంథాల్ని స్వయంగా రాశారు. పరిష్కృత ప్రతులు తయారుచేసి ముద్రించారు. తెలుగు భాషకు వీరు చేసిన సేవ అనన్య సామాన్యం. తెలుగు భాషకు అంతర్జాతీయంగా కీర్తి ప్రతిష్టలు తెచ్చింది పాశ్చాత్యులే అన్న విషయం మనం మరచిపోకూడదు.
తెలుగుభాషకున్న విశిష్టతను బట్టి, శ్రుతి మాధుర్యాన్ని బట్టి పాశ్చాత్యులు ఈ భాషను 'ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్'గా ప్రస్తుతించారు. భారతీయ భాషల్ని విపులీకరిస్తూ జె.టి.యస్. హాల్డేన్ 'తెలుగు భాషకు, అత్యంత సమన్వయ శక్తివున్నదని, దీనికి విభిన్న స్రవంతుల్ని తనలో లీనం చేసుకొనే సమర్థత వున్నదని కొనియాడాడు" సాహితీ సమరాంగణ సార్వభౌముడు శ్రీకృష్ణదేవరాయలు "దేశ భాషలందు తెలుగు లెస్స" అని కొనియాడాడు. యావత్ భారతదేశంలో సంగీతానికి అనువైన చక్కని అజంత భాష తెలుగు. క్రీస్తు పూర్వం హాలుని "గాథా సప్తశతి" రచనా కాలానికే, తెలుగు భాష వాడుకలో వున్నట్లు చారిత్రక సాహిత్య పరిశోధనల ద్వారా తేటతెల్లమవుతోంది.

**i) మరుగున పడిన అనేక తెలుగు కావ్యాల్ని పద్యాల్ని తెలుగులోకి తీసుకు వచ్చింది ఎవరు?**
A) ప్రాచ్యులు B) పాశ్చాత్యులు C) చోళులు D) శాతవాహనులు
**ii) హాలుడు వ్రాసిన గ్రంథమేది?**
A)పూర్వగాథాలహరి B)గాథా సప్తశతి C) శబ్దరత్నాకరం D) సౌందర్య లహరి
**iii)భారతీయ భాషలను విపులీకరిస్తూ తెలుగు భాషకు అత్యంత సమన్వయ శక్తి కలదని కొనియాడినది ఎవరు?**
A) జె. టి. యస్. హాల్డేన్ B)సి.పి. బ్రౌన్ C) శ్రీకృష్ణదేవరాయలు D) జార్జి గ్రియర్సన్
**iv) ప్రపంచ భాషా కుటుంబాల్లో అతి పెద్ద భాషా కుటుంబం ఏది?**
A) ఇండో యూరోపియన్ భాష B) ద్రావిడ భాష C) టిబేటు భాష D) సంస్కృత భాష
**v) వివిధ ద్రావిడ, ద్రావిడేతర కుటుంబ భాషల్లో ప్రముఖ స్థానం ఆక్రమించిన భాష ఏది?**

A)) తెలుగు B ) కన్నడ C ) తుళు D ) సంస్కృత భాష

**Vi)“దేశ భాషలందు తెలుగు లెస్స" అని కొనియాడింది ఎవరు** ?

A) జార్జ్ గ్రియర్సన్ B )సి.పి. బ్రౌన్ C) జె. టి. యస్. హాల్డేన్D )శ్రీకృష్ణదేవరాయలు

## 2. కింది గద్యాంశములను చదివి ఏదైనా ఒకటి ఎన్నుకొని అడిగిన ప్రశ్నలకు సరియైన సమాధానమును గుర్తించుము. 6 x 1 = 6

**A**) ఇతిహాస కథలను ఆడుతూ చెప్పే నృత్యమే కథాకళి నృత్యంగా కథాకళిలో ప్రతి భావం మానవ ప్రవర్తనను మార్చడానికి, ఆధ్యాత్మికతను సాధించడానికి వేదికవుతుంది. కథాకళి సంస్కృత కావ్యాలలో దాగివున్న రహస్యాన్ని వెలికితీసింది. ఈ రహస్యాన్ని విస్తృత సమాజానికి అందుబాటులోకి తెచ్చింది. కేరళ రాష్ట్రానికి చెందిన శాస్త్రీయ నాట్యకళారీతి కథాకళి. కథ అంటే కథ, కళి అంటే ఆట. కథల ఆట అని చెప్పవచ్చు.
17 శతాబ్దానికి చెందిన వెట్టత్తురాజు కథాకళికి మెరుగులు దిద్దాడు. రాజు కథాకళికి ముఖ్యమైన ఘట్టాలను, పరిచయం చేసాడు. కొట్టారక రాజు ఆలయ ప్రాంగణంలో ప్రదర్శించే నాటకాలను స్థానిక ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. ఈ విధంగా ఇతిహాసాలని పవిత్రకథలు ప్రజలకు చేరువయ్యాయి. 17వ శతాబ్ది చివరిలో 'కళియోగం' అనే కథాకళి బృందాలు స్థాపించబడ్డాయి. ఈ బృందాలు కేరళలోని దేవాలయాలలో కథాకళి నృత్య రూపకాన్ని ప్రదర్శించేవి.
ఇందులో కళాకారులు రామాయణం, మహాభారతం మొదలైన ఇతిహాసాల నుంచి, పురాణాల నుంచి పాత్రలను ప్రదర్శిస్తారు. కళాకారులు ధగధగ మెరిసే ఆభరణాలు, కిరీటాలు, దుస్తులతో ఆకట్టుకుంటారు. వివిధ రకాలైన పాత్రలకు వివిధ సంకేతాలతో కూడిన మేకప్ వేసుకుంటారు. మానవులు, దేవతలు, రాక్షసులు మొదలయిన రూపాలను ప్రదర్శించడానికి వివిధ రకాలైన దుస్తులను, అలంకరణ సామాగ్రిని వాడతారు. ఈ కళ కున్న ప్రత్యేకత ఏమిటంటే కళాకారులెవరూ నోరు తెరిచి మాట్లాడరు. కథనంతా హావ భావ ప్రకటనల తోనూ, చేతి సంజ్ఞలతోనూ ప్రకటింప చేస్తారు. ముఖంలో కనిపించే చిన్న, పెద్ద కదలికలు, కనుబొమలు, కను గుడ్లు, ముక్కు, చెంపలు, గడ్డం మొదలైన వాటిని సూక్ష్మంగా నేర్పుగా కదలిస్తూ వివిధ భావాలను ప్రకటిస్తారు. భావ ప్రకటన ఆవశ్యకతను బట్టి ఏ అవయవాలను కదిలించాలన్నది ప్రదర్శించడానికి వివిధ రకాలైన దుస్తులను, అలంకరణ సామగ్రిని వాడతారు.
300 సం||రాలు కథాకళికి బాసటగా నిలిచిన 'నంబూద్రి' కుటుంబానికి చెందిన 'ఒలప్పమన్న ఈ కళకు ఆదరణను పెంచారు. కథాకళి యొక్క సంస్కృతిని పాశ్చాత్యులకు అందించడానికి బార్బరా విజయకుమార్, కళామండలం విజయకుమార్ కలసి "కళా చేతన కథాకళి" అనే సంస్థను స్థాపించారు. - బ్రిటన్ లోని అన్ని వయసులవారికి శాస్త్రీయ కథాకళిని అందించడానికి వారు 30 సంవత్సరాలు కృషిచేసారు. కథాకళిలోని అద్భుతమైన దుస్తులు, అలంకరణతో కథాకళి ప్రత్యేకమైనదిగా చెప్పవచ్చు సున్నితమైన గానంతో, శక్తిమంతమైన నటనతో ప్రపంచనలుమూలలు ఆకర్షించే విధంగా అలరారుతోంది కథాకళి.

**<u>ప్రశ్నలు:</u>**

i) **కథాకళి నృత్యం దేనికి వేదిక అవుతుంది ?**

A) మానవ ప్రవర్తన మార్చడానికి.

B) ఆధ్యాత్మికతను సాధించడానికి
C) విస్తృత సమాజం సాదించడానికి
D) A మరియు B

**ii)ఆలయ ప్రాంగణంలో ప్రదర్శించే నాటకాలను స్థానిక ప్రజలకు అందుబాటున తెచ్చినది ఎవరు?**
A) విజయకుమార్ B) బార్బరా C) కొట్టారకరరాజు D) పెట్టత్తురాజు.
**iii) కథాకళి నృత్యానికి ఉన్న ప్రత్యేకత ఏమిటి?**
A) వివిధ రకాలైన దుస్తులు ధరించడకపోవడం.
B) కళాకారులెవరూ నోరు తెరిచి మాట్లాడకపోవడం.
C) కళాకారులు నోరు తెరిచి మాట్లాడం
D) అలంకరణ సామాగ్రిని వాడుకపోవడం.
**iv) "కళా చేతన కథాకళి" సంస్థను ఏ ఉద్దేశంలో స్థాపించారు?**
A) కథాకళి యొక్క సంస్కృతి జానపదులకు అందించడానికి
B) ఇతిహాస కథలను సమాజానికి అందించడానికి
C) దేవాలయాలలో ప్రచురించడానికి
D) కథాకళి యొక్క సంస్కృతిని పాశ్చాత్యులకు అందించడానికి
**v) కథాకళి నృత్యం వేటిని వెలికి తీసింది?**
A) తెలుగుకావ్యాలలో దాగివున్న రహస్యాలను
B) సంస్కృత కావ్యాలలో దాగివున్న రహస్యాలను
C) ఉర్దు కావ్యాలలో మిగి వున్న రహస్యాలను
D) ఏదీకాదు
**vi) కథాకళికి నృత్యానికి బాసటగా నిలిచిన కుటుంబం?**
A) నంబూద్రి B) అంబూద్రి C) సంబూద్రి D) దేవాద్ర

B) వేదనా భరితమైన కులమతాలకంటే మానవతా సంబంధాలు , అభివృద్ధి చెందాలనే తపన కలిగిన మహా మనిషి గుర్రం జాషువా 1895 సెప్టెంబరు నెల 28 వ తేదీన జన్మించాడు . గుంటూరు జిల్లా వినుకొండ తన స్వస్థలం. కులమతాలకంటే అతీతంగా తన తల్లిదండ్రులు ఆదర్శ వివాహం చేసుకున్నారు. తాను మాత్రం చిన్నప్పటినుండి కుల మత విచక్షణలను ఎదురించి, పేదరికాన్ని అనుభవించి , కఠిన బాధాజీవనంలో ఆధునిక భావాలను జీర్ణించుకున్నవారు గుర్రం జాషువా నరనరాల్లో పెల్లుచికేభావతీవ్రత ఆయన కవిత. అంటరానితనమనే మదగజాన్ని పద్యమనే అంకుశంతో సమాజమును సాహిత్యమును సంస్కరించారు.

జాషువా రచించిన ఖండకావ్యాలలో " అఖండ కీర్తిని సంపాదించిన వాటిలో స్వప్న కథ " పిరదౌసి , గబ్బిలం , కాందిశీకుడు , నేతాజీ , బాపూజీ , స్వయంవరం , క్రీస్తుచరిత్ర మొదలైనవి కీర్తిని సంపాదించి పెట్టాయి. ఆయన వ్రాసిన క్రీస్తుచరిత్ర కావ్యమునకు ఆనాటి రెండవ రాష్ట్రపతి డా. సర్వేపల్లి రాధకృష్ణన్ గారి జయంతి రోజున గురు పూజోత్సవం సందర్భముగా ' పద్మభూషణ్ ' అవార్డును పొందారు. ఉభయ భాషా ప్రవీణను పూర్తి చేసి, ఆకాశవాణి రేడియో కేంద్రములో ప్రొడ్యూసర్ గా పని చేసి విశేషమైన ఆదరణను పొందారు.

జాషువా గారి బిరుదులలో ' కవికోకిల', ' కవితా చక్రవర్తి', ' కవితా విశారద', ' కవి సామ్రాట్ ' మొదలగు బిరుదులను పొందారు. రాజు మరణించెనొక తార రాలిపోయె , కవి మరణించెనొక తార గగనమెక్కె , సుకవి జీవించు ప్రజల నాలుకలయందు అన్నట్లుగా ప్రపంచఖ్యాతిని పొందాడు కావున కష్టేఫలిఅని చెప్పవచ్చు

<u>ప్రశ్నలు:</u>

**i) గుర్రం జాషువా గారు ఏమి అభివృద్ధి చెండాలని తపన పడ్డారు?**
A) మానవతా సంభందాలు B) కులమత సంభందాలు C) A మరియు B D ) ఏది కాదు
**ii) గురు పూజోత్సవమును ఎవరి జయంతికి జరుపుకుంటారు?**
A) డా. బాబు రాజేంద్ర ప్రసాద్ B ) సర్వేపల్లి రాధ కృష్ణన్ C ) జవహర్ లాల్ నెహ్రూ D)బాల గంగాధర తిలక్
**iii) జాషువా గారి ఖండ కావ్యాలలో కీర్తి తెచ్చిన కావ్యము?**
A) అమృతవీణB)ముంతాజ్ మహల్ C )మహా ప్రస్థానం D) స్వప్న కథ
**iv) పద్మ భూషణ్ అవార్డును ఏ గ్రంధానికి పొందారు?**
A) క్రీస్తు చరిత్ర B)వసు చరిత్ర C) స్వప్న కథ D) అసమర్ధుని జీవ యాత్ర
**v) జాషువా గారు ప్రసిద్ధి పొందిన బిరుదు?**
A) భారత కోకిల B )కళా ప్రపూర్ణC )కవి కోకిల D )ఏవి కావు
**vi) జాషువా జన్మించిన సంవత్సరం**?
A) 1966 జూన్ B )1895 సెప్టెంబరు C) 1974 డిసెంబరు D ) 1968 ఆగస్టు

## భాగము – బి

## 3. కింది ప్రశ్నలలో ఆరింటికి సమాధానాలు రాయము. ప్రతి ప్రశ్నకి నాలుగేసి సమాధానాలు ఉన్నాయి. సరైన సమాధానమును ఎన్నుకొని రాయండి. 6 x 1 = 6

i) ఎన్నడునైన యోగి విభులెవ్వని పాదపరాగ మింతయుం" - ఈ పద్యపాదం ?
A) ఉత్పలమాల B) చంపకమాల C) మత్తేభం D)శార్ధూలం
ii) క్రిందివానిలో ఆరవగణం 'య' గణంగా గల పద్యం
A) చంపకమాల B) శార్ధూలం C) ఉత్పలమాల D)మత్తేభం
iii) ఛందోనియమాల ప్రకారం 'వచ్చెదన్' అను పదం?
A) భగణం B) మగణం C) రగణం D) మగణం
iv) ఉత్పలమాల పద్యం మొత్తంలో ఉండే లఘువుల సంఖ్య?
A) 20 B) 24 C) 48 D) 44
V) ఈ క్రింది వానిలో ఇంద్రగణం కాని దానిని గుర్తించండి?
A) నల B) సగ C) నగ D) సల
Vi) ప్రతి పాదంలో వరుసగా ఒక సూర్య గణం, రెండు ఇంద్ర గణాలు, రెండు సూర్య గణాలు, వచ్చే పద్యం ఏది?
A) చంపకమాల B) ఆటవెలది C ) ఉత్పలమాల D) తేటగీతి

Vii) 20 అక్షరాల గల పద్య పాదం ఏది ?
A) చంపకమాల B) ఉత్పలమాల C)మత్తేభం D) ఆ మరియు ఇ

## 4. కింది ప్రశ్నలలో ఏవైనా ఆరింటికి వాని దిగువ ఇచ్చిన సమాధానాలలో సరియైన సమాధానం ఎన్నుకొని రాయండి. 6 x 1 = 6

**i) కింది వాటిలో ఉపమాలంకారం కలిగిన వాక్యం**
A) అతని మాట సింహగర్జనేమో !
B) లతిత పాడితే కోకిల పాడినట్లే
C) ఆమె కంఠస్వరం కోకిల పాటలా ఉంది
D) పిల్లల అల్లరి ముందు కోతి అల్లరి కూడా తక్కువే
**ii) ఊహించి చెప్పడం ప్రధాన లక్షణంగా గల అలంకారం?**
A) ఉపమాలంకారం B) ఉత్ప్రేక్షాలంకారం C) రూపకాలంకారం D)అతిశయోక్తి
**iii) ఉపమేయ, ఉపమానాలకు అభేదం చెబితే అది ఏ అలంకారం?**
A) ముక్త పద గ్రస్తము B) వృత్త్యనుప్రాస C) రూపకాలంకారంD)అతిశయోక్తి
**iv) ఒక వస్తువునే అనేకులు, అనేక విధాలుగా వర్ణిస్తే దానిని ఏ అలంకారం అంటారు?**
A) రూపక B) శ్లేష C) ఉత్ప్రేక్షాలంకారం D) అతిశయోక్తి
**V) సామాన్యాన్ని విశేషం చేత, విశేషాన్ని సామాన్యం చేత సమర్ధించే లక్షణం గల అలంకారం?**
A) అతిశయోక్తి B) క్రమాలంకారం C) అర్థాంతరన్యాసం D) ఉపమాలంకారం
**Vi) ఆ పట్టణంలో భవనాలు, ఆకాశాన్ని తాకుతున్నాయి ఈ వాక్యంలో అలంకారం?**
A) ఉత్ప్రేక్షాలంకారం B) అర్థ అంతరన్యాసాలంకారం C) అతిశయోక్తి అలంకారం
D) రూపకాలంకారం
**Vii) ప్రధానంగా అలంకారాలు ఎన్ని రకాలు?**
A) 6 రకాలు B) 2 రకాలు C) 4 రకాలు D) 8 రకాలు

## 5. ఈ కింది ఆంగ్ల గద్యాంశాన్ని తెలుగులోనికి అనువదించండి. 1 x 5 = 5

**Education can open our eyes and expand our minds unlike anything else. It allows us to continually reshape how we see the world, leading to an improved and more well-rounded life. And it all starts with being a student. Regardless of what level of education you've completed, these motivational quotes for students are sure to inspire you to reignite your passion for learning. We gain knowledge through books, travel, or simply speaking with people who've had different life experiences. Being committed to growth and seeing how it makes the world better is one of the great joys of life.**

## భాగము – సి

**6. కింది వానిలో ఒక అంశాన్ని వివరిస్తూ 200 పదాలకు మించకుండా వ్యాసం రాయండి. 1x 6 = 6**

i) మాతృభాషలో విద్యాబోధన
ii) నేటి యువత పై సామాజిక మాధ్యమాల ప్రభావం
iii) జాతీయ సమైఖ్యత
iv) కోవిడ్ -19 నేర్పిన పాఠాలు

## భాగము – డి

**7. కింది ప్రశ్నలలో రెండు ప్రశ్నలకు జవాబులు రాయండి. 2 x 5 = 10**

i) పూర్వపు తెలుగు వారి ఆటలను గురించి వివరించండి?
ii) చాటు పద్యాల్లో ప్రజా జీవనాన్ని వివరించండి?
iii) తెలుగులో వచ్చిన జాతీయోద్యమ కవిత్వాన్ని వివరించండి?
iv) వేమన నీతులను వివరించండి?

**8. కింది వానిలో ఒకదానికి సందర్భ సహిత వ్యాఖ్య రాయండి. 1 x 4 = 4**

i ) భరత ఖండంబు చక్కని పాడియావు
ii) కదనరంగంలో శత్రువుల నెదిరించి వీరస్వర్గమలంకరించినాడు.
iii) ఇతని భావములెట్లు కృత్రిమములు కానివో యితని భాషయు నట్లే

**9. కింది పద్యములలో ఒక పద్యానికి ప్రతిపదార్థ తాత్పర్యం రాయండి.**
**1 x 6 = 6**

**i)** నుతజలపూరితంబులగు నూతులు నూఱిటికంటె సూనృత
వ్రత! యొక బావి మేలు; మఱి బావులు నూఱిటికంటె నొక్క స
త్క్రతువది మేలు; తత్క్రతు శతంబునకంటె సుతుండు మేలు; త
త్సుత శతకంబుకంటె నొక సూనృతవాక్యము మేలు సూడఁగన్

**ii)** జనకుని భంగి రామ నృపచంద్రుని, నన్నును దల్లిమాఱుగాఁ
గని, కొలువంగ నేర్చు గుణ గణ్యుని, లక్ష్మణు నీతి పారగున్
వినఁ గన రాని పల్కు లవివేకముచేతను బల్కినట్టి యా
వినుత మహాఫలం బనుభవించితి నంచును జాటి చెప్పుమా

**10. కింది ప్రశ్నలలో ఒకప్రశ్నకు ఇరవై వాక్యాలలో జవాబు రాయండి.**
**1 x 5 = 5**

**i)** కలేకూరి ప్రసాద్ స్త్రీలలో ఆశించిన చైతన్యం ఏమిటి?
**ii)** అద్దేపల్లి దర్శించిన కొత్త మానవుడు ఎలా ఉన్నాడు?

iii) సత్య ప్రాశస్త్యాన్ని గురించి శకుంతల ఏమని పలికింది ?

**11. కింది వానిలో ఒకదానికిసందర్భ సహిత వ్యాఖ్య రాయండి. 1 x 4 = 4**

i) ఇట్టులసత్య భాషణం బుచితంబే
ii) అమ్మతనం ముందు అమ్మకం తనం ఓడిపోతుంది
iii) మానవత్వమే మంటగలిసెనా

**12. కింది ప్రశ్నలలో ఒకదానికి సమగ్రంగా సమాధానం రాయండి. 1x6=6**

i) ఆశ ఖరీదు అణా' నాటిక సారాంశాన్ని రాయండి
ii) 'తెరచిన కళ్ళు' నాటికలో డాక్టరు కళ్ళను సత్యం తెరిపించిన విధానం వివరించండి.

**13. కింది ప్రశ్నలలో ఒకదానికి 20 వాక్యాలలో జవాబు రాయండి. 1x6=6**

i) నాటక లక్షణాలను గురించి వివరించి, ఏదైనా ఒక నాటకాన్ని పరిచయం చేయండి.
ii) శతక లక్షణాలు తెలిపి మీకు తెలిసిన రెండు నీతి శతకాలు గురించి వివరించండి.

**14. ఈ కింది వానిలో ఒకదానికి జవాబునివ్వండి 1 x 4 = 4**

i) శ్రీశ్రీ వారి రచనాశైలి సమాజ చైతన్యానికి ఉపకరించిన విధము తెలుపుము.
ii) చేమకూర వేంకట కవి గురించి రాయండి?
iii) కందుకూరి సంఘ సంస్కరణలు వివరించండి?